సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

మంగళవారం, జూన్ 11, 2024



## లోతట్టు ప్రాంతాల ప్రజలను

# అప్రమత్తం చేయండి

- ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి ప్రభుత్వం సిద్ధం
- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడుతోన్న నేపథ్యంలో గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ డి. అనసూయ (సీతక్క) ఆదేశించారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షను ఆమె నిర్వహించారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నాయని అన్నారు. ఈ క్రమంలో ముందస్తుగా సమస్యలను గుర్తించి వాటిని పరిస్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలు, వరదల నేపథ్యంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా కొత్త కనెక్షన్, పాత కనెక్షన్ పై ఆమె ఆరా తీశారు. పాత గృహాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కుంటలు, చెరువులు, డ్యాంలు, రిజర్వాయర్లకు వస్తున్న వరదపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకొని, చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వల్ల పారిశుద్ధ్య లోపము, కలుషిత నీరు వలన అంటు వ్యాధులు ప్రబలే అవకాశము ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హోటళ్ళు, మార్కెట్లు, దుకాణాలలో నిల్వ యుంచే వస్తువులపై నిఘా ఉంచాలని అన్నారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటే వాటిని తాత్కాలికముగా నిషేధించాలని అన్నారు. కోళ్ళ ఫారముల యాజమాన్యంతో పారిశుద్ధ్యపై వారిని అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలను తొలగించుట, గుంతలు పూడ్చటం, నీటి నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్, ఫీనాయిల్ చల్లడం మొదలైనవి చేపట్టాలని సూచించారు. జిల్లా, డివిజనల్ పంచాయితీ అధికారులు, సంబంధిత మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. త్రాగు నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని అన్నారు. ఆరోగ్య శాఖ సహకారంతో ఓ.ఆర్.ఎస్. ద్రావణ ప్యాకెట్లు అందేటట్లు చర్యలు తీసుకోవాలని, వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ కమిషనర్, శాఖ పరమైన అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342




## వైభవంగా పెద్దమ్మతల్లికి బోనాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ మున్సిపల్ విలీన గ్రామమైన యకిన్ పూర్ గ్రామంలో ఆదివారం శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ పెద్దమ్మ తల్లికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి గ్రామంలోని ముదిరాజ్ కుటుంబ సభ్యులందరూ ప్రతి ఇంటి నుండి ఒక బోనం వండి అమ్మవారికి గ్రామం నుండి ఊరేగింపుగా ఊరి చివరలో ఉన్న పెద్దమ్మ ఆలయం వరకు డబ్బు చప్పుల్లతో ద్యావతి వారి విన్యాసాలతో ర్యాలీగా పెద్దమ్మ ఆలయం వరకు చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి బెల్లం శాఖతో తయారుచేసిన నైవేద్యం తో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, కుటుంబ సభ్యులతో పాటు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రక్తంతో గీసిన చిత్రపటం బహూకరణ

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** మండలంలోని రహీంఖాన్‌పేట, గ్రామానికి చెందిన అంతగిరి శ్రీనివాస్ సోమవారం తమ అభిమాన నాయకుడు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా తన అభిమానాన్ని చాటుకున్నాడు. తన శరీరంలో నుంచి రక్తాన్ని తీసి తన అభిమాన నాయకుడి చిత్రపటము గీసి తమ నాయకుడి అందించాడు. ఇంతటి ప్రేమ అభిమానం చూపించడం పట్ల తమ నాయకుడు పార్టీ కార్యకర్తలు అంతగిరి శ్రీనివాసులు అభినందించారు. కార్యక్రమంలో తమ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి
# అధిక ప్రాధాన్యత కల్పించాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ప్రతి ఫ్రై డే ప్రభుత్వ కార్యాలయాల్లో డ్రై డే నిర్వహణ
- సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పి.గౌతమి, ఖీమ్యా నాయక్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల విజయవంతంగా నిర్వహించ డంలో అధికారులు సఫలీకృతులయ్యారని కలెక్టర్ అభినందించారు. పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రజావాణికి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు, పెన్షన్ల మంజూరు దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54 దరఖాస్తులు, ఉపాధి కల్పనకు సంబంధించి 11 దరఖాస్తులు మొదలగు వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 121 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వీటిని వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు.

వర్షాకాలం రానున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధులను నియంత్రణకు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో సైతం ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాస్థాయిలో మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ప్రతి ఫ్రైడే ఫ్రైడే నిర్వహించాలని, నీటి నిల్వలను తొలగించి శుభ్రం చేయాలని, మన కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. గౌతమి, కిమ్యా నాయక్, అర్.డి.ఓ.లు రమేష్, రాజేశ్వర్, జిల్లా, మండల స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమ సంఘం
# జిల్లా కమిటీ ఎన్నిక

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** దివ్యాంగుల సంక్షేమ జిల్లా సంఘాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమస్యలో దివ్యాంగులకు కలుగుతున్న ఇబ్బందులు, సమస్యలపై చర్చించి అందరం కలిసి కట్టుగా పరిష్కరించుకోవాలని తీర్మానించారు. ముఖ్యముగా దివ్యాంగుల రైల్వే పాసులపై గవర్నమెంటు డాక్టర్ల సంతకాలు కాని వారికి డాక్టర్ల సంతకాల కోసం సంప్రదించాలని తీర్మానించారు.

నూతన కార్యవర్గము.

జిల్లా గౌరవ అధ్యక్షులుగా బియ్యంకార్ శ్రీనివాస్, చీకోటి అనిల్, అధ్యక్షురాలిగా ఆకుల సంధ్య, ఉపాధ్యక్షులు : జవ్వాజి అమర్ నాత్, ప్రధాన కార్యదర్శి బోగ రాజయ్య, సహాయ కార్యదర్శి అంబటి శ్రీనివాస్, కోశాధికారి తడిగొండ లత, కార్యవర్గ సభ్యులు యండి ఖాదర్, మిట్టపెల్లి రమేష్, వెల్ది గణేష్, గవ్వలపెల్లి సుజాత, సుల్తాన మహమ్మద్ ను ప్రకటించారు.






### ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడి ముక్కెర చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా
# అన్నదానం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్ర శేఖర్ జన్మదినం సందర్భంగా పట్టణ పాత్రికేయుల ఆధ్వర్యంలో కోరుట్ల సేవాదళ్ సహకారంతో పట్టణంలోని నిరుపేద చిన్నారులకు ఒకపూట భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్,మహమ్మద్ సాజిద్ అలీ, సలావుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జానిల్, కిషన్, సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, సభ్యులు మనోజ్, బన్నీ, ఆకాశ్, శ్రీజన్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి
- పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి
- వరదల నివారణకు చర్యలు తీసుకోవాలి
- వ్యాధుల నియంత్రణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి
- స్వశక్తి మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రత్యేక చర్యలు
- వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై వీసీ ద్వారా సమీక్ష



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ సీతక్క ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, డి ఆర్ డి ఓ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రబలే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వ్యాధులను నియంత్రణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు.

మంచినీటి ట్యాంకులను తరచూ శుభ్రపర చాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలని పేర్కొన్నారు. డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా వెంట వెంటనే సిల్ట్ తొలగించాలని, ఈ మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నల్లాల వద్ద, బోర్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. దోమల నియంత్రణకు కృషి చేయాలని, విష జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి ట్యాంకుల్లో ఎప్పటి కప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కోటిమంది స్వశక్తి మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందుకోసమే స్కూల్ యూనిఫామ్స్ తయారీ బాధ్యతను మహిళలకు అప్పగించామని చెప్పారు. గ్రామం, మండలం, జిల్లాలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పురాతన ఇండ్లను గుర్తించాలని, ఎలాంటి నష్టం కలుగకుండా చూడాలని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఉరుములు, మెరుపుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

నీటికి దూరంగా ఉండాలని, ఎత్తయిన భవనాలు, చెట్లకు దూరంగా ఉండాలని, విద్యుత్ పరికరాల వాడకం నివారించాలని, విద్యుత్ పరికరాల కనెక్షన్లు డిస్కనెక్ట్ చేయాలి వైర్ పరికరాలను ఉపయోగించవద్దు ఉదాహరణకి ల్యాండ్‌లైన్ ఫోన్లు లేదా టెలివిజన్ వంటివని వివరించారు.

పిడుగుపాటు సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించవద్దు, ఇనుప కడ్డీలున్న గొడుగులను ఎప్పుడూ ఉపయోగించవద్దు.. పిడుగుపాటుకు గురైన వారికి వెంటనే వైద్య నిపుణులు చేరుకునే ముందు ప్రథమ చికిత్స అందించాలని, ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. పిడుగుపాటుకు గురైన వ్యక్తిని తాకడం సురక్షితమని, పిడుగుపాటుకు గురైన వ్యక్తులు ఎటువంటి విద్యుత్ ఛార్జీని కలిగి ఉండదు మరియు వారిని సురక్షితంగా తాకవచ్చని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీసీలో జెడ్పీ సీఈవో ఉమారాణి, మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్, జిల్లా పంచాయితీ అధికారి వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి, గ్రిడ్ ఈఈ విజయ్ కుమార్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి**

వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమా లను మంత్రి సీతక్కకు వివరించారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయిస్తున్నామని వివరించారు. వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ అధికారులతో కలిసి ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విష జ్వరాలు, డెంగీ ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్రైనేజీల్లో సిల్ట్ తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. స్వశక్తి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు తీరుపై సర్వే వేగవంతంగా చేపడుతు న్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో ఎక్కడ ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నామని వివరించారు.




# చెరువుల పరిరక్షణ అందరి బాధ్యత

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీరామ కుంట చెరువును అధికారులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద మాట్లాడుతూ మనిషి ప్రకృతితో మమేకమై జీవించినప్పుడే మనుగడ సాధ్యమని, భూమిలో నీటి నిల్వలు పడిపోకుండా ఉండాలంటే చెరువులను పరిరక్షించాల్సిన బాధ్యత ఇటు ప్రజా ప్రతినిధులతోపాటు, అధికారులు, ప్రజలపై ఉందన్నారు. గతంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బండారి లేఔట్ అంటే ముంపుకు గురయ్యే ప్రాంతంగా ముద్రపడిందని కానీ గత పదేళ్ల కాలంలో ఎంతో ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ వరద ముంపును తొలగించడంతో నేడు ఇక్కడి ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ప్రజలు సంతోషంగా ఉన్నప్పుడే ప్రజా ప్రతినిధులుగా మేము సంతోషంగా ఉంటామన్నారు. ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తుర్క చెరువు, జంగారి కుంట, శ్రీరామ కుంట, ఎల్లం బాయి కుంటలకు సరిహద్దులను నిర్ణయించి చెరువు ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో చెరువులను ఆహ్లాదభరితంగా తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణారావు, డీఈలు దానయ్య, శ్రీనివాస్, ఏఈఈ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు జ్యోతి నరసింహారెడ్డి, ప్రణయ ధనరాజ్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, బండారి లేఔట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# బీజేపీ సంబురాలు

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** భారత ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోడీ, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంజయ్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో పటాకులు పేల్చి, స్వీట్ పంపిణీ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి బర్కాం నవీన్ యాదవ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పత్తిపాక సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, ఉపాధ్యక్షులు చొప్పదండి అంజన్న, మోర శ్రీహరి, మ్యన రాంప్రసాద్, ఆదిపెల్లి శ్రీనివాస్, గాజుల వేణుశంకర్, బాలకిషన్, కొడం ఆనంద్‌బాబు, ఇంజాపూరి మురళి, దుమాల శ్రీకాంత్, కోడం శ్రీనివాస్, గుడ్ల విష్ణు, మొర రవి, తాటిపాముల సత్యం, బండారి వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీధర్, మహేశుని అనిల్, అనిల్ గౌడ్, వేముల రజనీకాంత్, పంపరి అర్జున్, అంకారపు రాజు, దూడం సురేష్, పరశురాములు గౌడ్, తాటిపాముల విష్ణు, కొండ మణికాంత్, మంచికట్ల భాస్కర్, మామిడిశెట్టి శేఖర్, అభినయ్, కొండి సత్యం, పార్టీ పట్టణ జిల్లా నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఫిట్‌నెస్ లేని విద్యాసంస్థల బస్సులపై కఠిన చర్యలు

- 60 ఏండ్ల వయస్సు పైబడిన వారిని డ్రైవర్లుగా నియమించరాదు
- త్వరలో విద్యాసంస్థల యాజమాన్యాలు, డ్రైవర్లతో సమావేశం
- డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ఫిట్ నెస్ లేని విద్యా సంస్థల బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ హెచ్చరించారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులను రవాణా చేసే విద్యా సంస్థలు తమ బస్సులను తప్పనిసరిగా ఫిట్ నెట్ కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తం గా 11922 విద్యా సంస్థ ల బస్సు లు ఉంటే ఇప్పటి వరకు కేవలం 8917 బస్సు లు మాత్రమే ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3005బస్సు లు కూడా సంబంధిత రవాణా శాఖ కార్యాలయం లో ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాలని ఆయన తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన విద్యా సంస్థల బస్సులు ఎట్టి పరిస్థితుల లో రోడ్ల పై తిరగరాదని, 15 సంవత్సరాలు దాటిన బస్సు లు, ఫిట్ నెస్ లేని బస్సుల లో విద్యార్థులను రవాణా చేస్తే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుండా యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీటీసీ మామిండ్ల చంద్రశేఖర్ హెచ్చరించారు. బస్సు మంచి కండిషన్ లో ఉంచడం తో పాటు అనుభవజ్ఞులైన వ్యక్తులను డ్రైవర్లగా నియమించాలని ఆయన సూచించారు. నిబంధల ప్రకారం 60 సంవత్సరాల వయస్సు పైబడిన వారిని డ్రైవర్లుగా నియమించరాదని ఆయన సూచించారు. ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లా లో 5725 బస్సులకు 4363 బస్సులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో 5985 బస్సులకు 4468 బస్సులు వికారాబాద్ జిల్లా లో 212 బస్సులకు 86 బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉన్నాయని మిగిలిన బస్సులు కూడా త్వర లో ఫిట్ నెస్ చేసుకోవాలని ఆయన తెలిపారు.అప్పటి వరకు ఎట్టి పరిస్థితుల లో ఆ బస్సు లను రోడ్ల పై తిప్పరాదని తెలిపారు. త్వరలో విద్యాసంస్థ ల యాజమాన్యాలతో, డ్రైవర్ల తో సమావేశం నిర్వహిస్తామని డి టి సి చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు.

# శివానందమూర్తి ఆధ్యాత్మిక దిక్సూచి



జ్ఞాన దీపం వెలిగించి, ఆత్మలోని చీకటి తొలగించి, వేదాంత మార్గం చూపించి, మోక్ష గమ్యం చేర్చిన మహా పురుషుడు, కందుకూరి శివానందమూర్తి. 20వ శతాబ్దానికి చెందిన ఒక ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, తత్వవేత్త, యోగులు. వారు తెలుగులో అనేక ఆధ్యాత్మిక గ్రంథాలను రచించారు. వేదాంత తత్వాలను సులభంగా అర్థం చేసుకోవడానికి ప్రజలకు బోధించారు.కందుకూరి శివానందమూర్తి (1928–2015) ఒక ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, తత్వవేత్త, మానవతావాది. ఆయన 20వ శతాబ్దపు ఆధ్యాత్మిక చరిత్రలో ఒక ప్రకాశవంతమైన అధ్యాయాన్ని అందించారు. 1928 డిసెంబర్ 21న ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరం జిల్లాకు చెందిన ఒక సంపన్న జమీందారీ కుటుంబంలో పుట్టినప్పటికీ, చిన్నతనం లోనే ఆధ్యాత్మికత యోగం పట్ల ఆకర్షితుల య్యారు. 1949లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి బీఎస్సీ పట్టా పొంది పోలీస్ శాఖలు 30 సంవత్సరాలకు పైగా సేవ చేసి పోలీసు శాఖలో డి.ఐ.జి. పదవి వరకు పనిచేశారు.ఉద్యోగ విరమణ తర్వాత "ఆనందవనం" అనే ఆశ్రమాన్ని స్థాపించి, తన జీవితాన్ని ఆధ్యాత్మిక బోధనలకు అంకితం చేశారు.శివానందమూర్తి గురూజీ అద్వైత వేదాంతాన్ని బోధించేవారు.ఆత్మసాక్షాత్కారం, మోక్షం సాధనకు యోగం, ధ్యానం, సేవను మార్గాలుగా ప్రబోధించారు.సరళమైన జీవితం, సత్యనిష్ఠ, ప్రేమ, కరుణ వంటి విలువలను నొక్కిచెప్పారు.ప్రపంచవ్యాప్తంగా శిష్యులు, అభిమానులను సంపాదించుకున్నారు.

శివానందమూర్తి తెలుగు, ఇంగ్లీష్ భాషలలో అనేక ఆధ్యాత్మిక గ్రంథాలను రచించారు."ఆత్మ విచారణ", "జీవిత సారం", "యోగ మార్గదర్శి" వంటి పుస్తకాలు ఆయన ప్రసిద్ధ రచనలలో కొన్ని.ఆయన రచనలు అనేక భాషల్లోకి అనువదించబడ్డాయి. "ఆత్మ స్వరూపం"ప్రతి ఒక్కరిలోనూ ఆత్మ అనే దైవత్వం ఉందని, దానిని గుర్తించడమే జీవిత లక్ష్యం అని శివానందమూర్తి నమ్మేతారు."కర్మ"మనం చేసే ప్రతి పనికి ఒక ఫలితం ఉంటుందని, దాని ద్వారానే మన జీవితాన్ని మార్చుకో వచ్చని ఆయన బోధించారు."జ్ఞానం"అజ్ఞానమే మన బాధలకు కారణమని, జ్ఞానం ద్వారానే మనం బాధల నుండి విముక్తి పొందగలమని శివానందమూర్తి నమ్మేతారు."సేవ"పరోపకారం ద్వారానే మనం ఆత్మ సాక్షాత్కారం పొందగలమని, సహజీవులకు సేవ చేయడమే మన కర్తవ్యం అని ఆయన బోధించారు. శివానందమూర్తి భారతదేశం తో పాటు విదేశాలలో లక్షలాదిమందికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించి ఆయన బోధనలు ప్రజల జీవితాలను మెరుగుపరచటంలో వారికి ఆనందం శాంతి అందించడంలో సహాయపడ్డాయి. యోగ, వేదాంతం, భగవద్గీత, వంటి అనేకంశాలపై శివానందమూర్తి బోధించారు. ఆయన ప్రసంగాలు చాలా సరళంగా, స్పష్టంగా ఉండేవి, శ్రోతలకు ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించడంలో చాలా ప్రభావంతంగా ఉండేవి. శివానందమూర్తి, అద్వైత వేదాంత తత్వాన్ని బోధించారు. ఆత్మ, బ్రహ్మ ఒకటే అని, మనలో ఉన్న దైవత్వాన్ని గుర్తించడం ద్వారా మోక్షాన్ని పొందవచ్చని బలంగా నమ్మేతారు. సేవా భావం, పరోపకారం చాలా ముఖ్యమైనవని శివానంద మూర్తి నొక్కి చెప్పారు. ఆయన స్వయంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు, అనేకమందికి అవసరమైన వారికి సహాయం చేశారు. సరళమైన జీవనం, అహంకార నివారణ, ఇంద్రియ నియంత్రణ, వంటి విలువలను శివానందమూర్తి బోధించారు.శివానంద మూర్తి గురూజీ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.పేదలు, అనాథలకు సహాయం చేయడానికి, విద్యాభ్యాసం అందించడానికి కృషి చేశారు.గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు కూడా కృషి చేశారు.శివానందమూర్తి జీవితం, బోధనలు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక మందికి స్ఫూర్తినిచ్చాయి. ఆయన ఒక నిజమైన ఆధ్యాత్మిక దివిజ్యజీవి, మానవతావాదిగా నిలిచిపోతారు.శివానందమూర్తి యోగం, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను చాలా బలంగా నమ్మేవారు. ఆయన బోధనలు సరళమైన జీవితం, సత్యనిష్ఠ, ప్రేమ, కరుణ వంటి విలువలపై ఆధారపడి ఉంటాయి. శివానందమూర్తి 2015జూన్ 10న ఆయన పరమపదించినప్పటికీ, ఆయన బోధనలు, ఆశ్రమం ద్వారా ఆయన ఆధ్యాత్మిక వారసత్వం నేటికీ కొనసాగుతుంది. కందుకూరి శివానందమూర్తి ఒక దివ్య జ్యోతి. ఆధ్యాత్మిక గురువు, మానవతావాది, ఆయన బోధనలు మానవాళికి ఒక అమూల్యమైన వారసత్వం. నేటికీ అనేక మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. దేశభక్తికి సమాజ ధర్మానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన శివానంద మూర్తి ఆధ్యాత్మిక అడుగుజాడల్లో నడుస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ గెంటేల వెంకట రమణా గురూజీ కళ్ళు మూస్తే దైవ పూజ కళ్ళు తెరిస్తే సమాజసేవ అనే ధర్మంతో ఆధ్యాత్మిక సామాజిక భక్తి పరమైన సేవలను అందిస్తున్నారు. "ఆనందవనం" ఆశ్రమం శివానందమూర్తి ఆశయాలను, యోగ, ధ్యానం, సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.


పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
+91 99121 97694




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) : తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2010-11 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 13 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని కుటుంబ యోగక్షేమాలు తెలుసుకొని,చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.**